క్లుప్తంగా

కూలీలకు పని కల్పించాలి

జెడ్పీ సీఈఓ రమేశ్



మాట్లాడుతున్న రమేశ్

హుస్నాబాద్‌రూరల్: గ్రామీణ కూలీలకు పని కల్పించి, ఉపాధిహామీ పనులను పెంచి కూలీల సంఖ్యను పెంచుకోవాలని జెడ్పీ సీఈఓ రమేశ్ అన్నారు. బుధవారం మాలపల్లి గ్రామాన్ని సందర్శించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డు అసిస్టెంట్లతో సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్ల గడిచిన సందర్భంగా ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలను జూన్ 2 నుంచి 21 వరకు నిర్వహిస్తుందన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ కుమారస్వామి, ఎంపీఓ సత్యనారాయణ, ఏపీఓ పద్మ, కార్యదర్శులు పాల్గొన్నారు.

కొమురవెల్లి(సిద్దిపేట): జాతీయ గ్రామీణ ఉపాధిహామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి, రాంసాగర్ సర్పంచ్ తాడూరి రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం గురువన్నపేట గ్రామంలో ఉపాధిహామీ పనులను సందర్శించారు. అనంతరం కూలీల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర పభుత్వం ఉపాధిహామీని నిర్వీర్యం చేసేందుకే బడ్జెట్‌లో నిధులను తక్కువ కేటాయించిందన్నారు. ఈ కార్యక్రమంలో వాడే మైశయ్య, తేలు చంద్రం తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఉద్యోగులపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): ఆర్పీల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని వెంటనే మహిళలకు క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఇమామ్ అన్నారు. బుధవారం కాంగ్రెస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళల పట్ల అసభ్యకరంగా మాట్లాడడం ఆర్పీలపై ఉద్యోగి సాయి కృష్ణ వ్యాఖ్యలు సిగ్గు చేటని అన్నారు. మహిళ చైర్ పర్సన్ మంజుల ఆర్పీలకు న్యాయం చేయకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో యువజన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గయాజుద్దీన్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ బైరి సాయి, తదితరులు పాల్గొన్నారు.

హామీలు నిలబెట్టుకోవాలి

హుస్నాబాద్: ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని వైఎస్సార్ టీపీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ అయిలేని మల్లికార్జున్ రెడ్డి డిమాండ్ చేశాడు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గంలో అనేక గ్రామాల్లో రోడ్లు అస్తవ్యస్తంగా మారాయన్నారు. నూతనంగా ఏర్పాటైన గ్రామ పంచాయతీల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో హుస్నాబాద్ మండల అధ్యక్షుడు గడ్డి అశోక్, జానకిరాంరెడ్డి, ప్రశాంత్, గూడ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

రైతులను దోచుకుంటున్న మిల్లర్లు



మాట్లాడుతున్న శెట్టిపల్లి సత్తిరెడ్డి

కొమురవెల్లి(సిద్దిపేట): ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తరుగు పేరుతో మిల్లర్లు రైతులను దోచుకుంటున్నారని సీపీఎం మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి అన్నారు. బుధవారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో రాంసాగర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో ప్రతీ వడ్లగింజను కొనుగోలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు అనేక షరతులు పెట్టి రైతులను మోసం చేస్తుందని అన్నారు. తరుగు పేరుతో రైతులను దోచుకుంటున్న మిల్లర్లపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నీళ్ల భిక్షపతి, ఎల్లయ్య, రవీందర్, దొడ్డనర్సింహులు, చింతల ప్రభాకర్, లింగయ్య గుజ్జ, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకోండి



పాత వస్తువులను అందిస్తున్న కాలనీ వాసులు

హుస్నాబాద్: ఇంట్లో నిరుపయోగంగా, వాడని పాత వస్తువులను మాకిచ్చి ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ రాజమల్లయ్య అన్నారు. పట్టణంలోని 8, 9, 15వ వార్డుల్లో బుధవారం ట్రిపుల్ ఆర్ సెంటర్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ రాజమల్లయ్య మాట్లాడుతూ ట్రిపుల్‌ఆర్ సెంటర్లు జూన్ 5వ తేదీ వరకు అందుబాటులో ఉంటాయన్నారు. పాత బట్టలు, పాత వస్తువులు, చెప్పులు, షూస్ మొదలైన పాత వస్తువులను ట్రిపుల్‌ఆర్ సెంటర్లకు చేరవేయాలన్నారు. కౌన్సిలర్లు వేణుయాదవ్, శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీపీ వెంకట్ పాల్గొన్నారు.

తూతూ మంత్రంగా సర్వసభ్య సమావేశం

- హాజరుకాని సర్పంచ్‌లు, అధికారులు
- ఇదీ సర్వసభ్య సమావేశం తీరు



మాట్లాడుతున్న ఎంపీపీ లతానరేందర్‌రెడ్డి



సమావేశానికి హాజరైన సభ్యులు

తొగుట(దుబ్బాక): మండల సర్వసభ్య సమావేశం తూతూ మంత్రంగా కొనసాగింది. ఎంపీపీ లతానరేందర్‌రెడ్డి అధ్యక్షతన బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో ప్రజా సమస్యలపై చర్చించాల్సిన ప్రజా ప్రతినిధులు డుమ్మాకొట్టారు. కాన్గల్ సర్పంచ్ ప్రేమలాచంద్రారెడ్డి మాత్రమే హాజరయ్యారు. ఆమె కొద్దిసేపు ఉండి సమావేశం నుంచి బయటకు వెళ్లిపోయారు. ఎంపీటీసీ సభ్యులు ఆరుగురు మాత్రమే హాజరుకాగా వెంకట్రావుపేట ఎంపీటీసీ సభ్యుడు పది నిమిషాలకే బయటకు వెళ్లిపోయారు. రోడ్లు మరియు భవనాలు, నీటిపారుదల, పట్టు పరిశ్రమ, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు సమావేశానికి హాజరుకాకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఈ సమావేశానికి హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకోకుండా ఉదాసీనంగా వ్యవహరించడంతో పరిస్థితినెలకొంటుందని పలువురు ఎంపీటీసీలు వ్యాఖ్యానించారు. మూడు నెలలకోసారి నిర్వహించే సమావేశాలకు ప్రజా ప్రతినిధులు గైర్హాజరుకావడం పట్ల ఎంపీపీ విస్మయం వ్యక్తంచేశారు. ఇక విద్యాశాఖ అభివృద్ధిపై ఎంఈవో యాదవరెడ్డి నివేదిక వినిపించారు. పదోతరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందని వివరించారు. జిల్లాలో 10 జీపీఏ సాధించి మండలంలో తొగుట ప్రథమ స్థానంలో నిలిచిందని చెప్పారు. విద్యార్థులకు ప్రజా ప్రతినిధులు, పదవీ విరమణ పొందిన అధికారులతో సమావేశం నిర్వహించాలని ఎల్లారెడ్డిపేట ఎంపీటీసీ వెలుపు స్వామి కోరారు. దీంతో ఎంఈవో స్పందించి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు లిఖిత పూర్వకంగా ఆదేశాలు జారీ చేస్తామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సరిపడా లారీలు పంపించడం లేదని సభ్యులు ఆందోళన వ్యక్తంచేశారు. వర్షా కాలం సమీపిస్తోందని జిల్లా ఉన్నతాధికారులు స్పందించి రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి ఆదుకోవాలని సభ్యులు కోరారు. రైస్ మిల్లర్లు సమస్యలు సృష్టిస్తున్నారని ఐకేపీ ఏపీఎం మగ్దూం అలీ సభ దృష్టికి తీసుకొచ్చారు. ప్రజా ప్రతినిధులు సహకరించకుంటే రైతుల పరిస్థితి దారుణంగా మారనుందని ఆందోళన వ్యక్తంచేశారు. మండలంలో బీటీ రోడ్ల మరమ్మతు పనులు ప్రభుత్వం చేపట్టిందని, ఇప్పటికే చాలా రోడ్లు బీటీ నిర్మించడం జరిగిందని మండలానికి బస్ సౌకర్యం కల్పించాలని సభ్యులు కోరారు. పదోతరగతి ఫలితాల్లో మండలంలో వందశాతం ఉత్తీర్ణత సాధించడంతో ఎంఈవో యాదవరెడ్డిని సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా

ఎమ్మెల్యే రఘునందన్‌రావు



చేగుంట వైస్‌ఎంపీపీ సోదరుడిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

దుబ్బాకటౌన్: కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు అన్నారు. బుధవారం దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రిలో చేగుంట వైస్ ఎంపీపీ రాంచంద్రం సోదరుడు అనారోగ్యంతో భాదపడుతున్న విషయం తెలుసుకొని పరామర్శించారు. అంతేకాక ఇటీవల మృతిచెందిన దుబ్బాక పట్టణానికి చెందిన పాతూరి వెంకట్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. జెడ్పీటీసీ కడతల రవిందర్‌రెడ్డి తల్లి మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని తిమ్మాపూర్‌లో వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మచ్చ శ్రీనివాస్, పుట్ట వంశీ, సుభాష్‌రెడ్డి, ప్రవీణ్ కుమార్, రమణారెడ్డి, రమేష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠ



పూజలు చేస్తున్న ప్రతాప్‌రెడ్డి

మర్కూక్(గజ్వేల్): మర్కూక్ మండలంలోని నర్సన్నపేటలో బుధవారం బొడ్రాయి ప్రతిష్ఠ శాస్త్రోక్తంగా చేపట్టారు. బుధవారం వేద పండితులు బొడ్రాయికి పుణ్యాహవాచనం, ప్రాయశ్చిత్త హోమం, జలాధివాసం, ధాన్యాదివాసం, పంచగవ్యాధి వాసం, మూల మంత్ర హోమం, అష్టదిక్బంధన, కూష్మండ, నారికేళ, జంభీరఫలం, గుడాన్నం, పొంగలి మొదలగు వాటితో బలిహరణ చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ యాదవరెడ్డి, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి హాజరై బొడ్రాయికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ యావత్తు గ్రామంలో అందరూ కలిసి చేసుకునే ఒకే ఒక్క పండుగ బొడ్రాయేనని గుర్తు చేశారు. తెలంగాణ సంస్కృతీ, సాంప్రదాయాలకు ప్రతీకగా బొడ్రాయి నిలుస్తుందన్నారు. సర్పంచ్ మాధవిరాజిరెడ్డి, ఎంపీపీ పాండుగౌడ్, జెడ్పీటీసీ మంగమ్మరాంచంద్రం, ఎంపీపీ ఉపాధ్యక్షుడు బాల్‌రెడ్డి, ఎంపీటీసీ నరేందర్, మాజీ సర్పంచ్ బాల్‌రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, పర్వాతాలు, మహేందర్‌రెడ్డి, మాధవరెడ్డి, జశ్వంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

జగదేవ్‌పూర్(గజ్వేల్): ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి అన్నారు. మండలంలోని ఎల్లాయిగూడలో బుధవారం పోచమ్మ ఆలయంలోని విగ్రహ ప్రతిష్ఠోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తర్వాత దేవాలయాలకు సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాములు, పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఆత్మ చైర్మన్ రంగారెడ్డి, ఏఎంసీ చైర్మన్ మదాసు శ్రీనివాస్, డీసీసీబీ డైరెక్టర్ అంజిరెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వీఓఏల సమస్యలు పరిష్కరించాలి



దుబ్బాక: మహిళా సమాఖ్య కార్యాలయం ఎదుట మోకాళ్లపై సమ్మె చేస్తున్న వీఓఏలు



సిద్దిపేటజోన్: వీఓఏల దీక్ష శిబిరం

భిక్షాటన చేస్తూ..

దుబ్బాక: వీవోఏల సమ్యలు పరిష్కరించాలని, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమని రాయపోల్ వీవోఏల సంఘం మండల అధ్యక్షుడు మల్లేశం ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం రాయపోల్ మండల కేంద్రంలోని మహిళ సమాఖ్య కార్యాలయం ఎదుట మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వీవోఏలకు రూ.26వేల కనీస వేతనం, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత, ఆరోగ్య బీమా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వినోద, సుభద్ర, నర్సింలు, కృష్ణ, రేణుక, లక్ష్మీ, విజయ, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

కొండపాక(గజ్వేల్): సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఐకేపీలో పని చేస్తున్న వీఓఏలు కొండపాకలో భిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. వీఓఏలు శంకర్, రాము, కిష్టయ్య,భాగ్యరాణిలు మాట్లాడారు. వీఓఏలు స్వప్న, లక్ష్మి, రేణుక, కృష్ణవేణి, యాదయ్య పాల్గొన్నారు.

సిద్దిపేటజోన్..

సిద్దిపేటజోన్: వీఓఏల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోపాలస్వామి డిమాండ్ చేశారు. ముస్తాబాద్ చౌరస్తా వద్ద ఐకేపీ వీవోఏల దీక్ష శిబిరంలో మాట్లాడారు. రాజు, చంద్రకళ, సుష్మ, తదితరులు పాల్గొన్నారు.

క్రీడారంగానికి పెద్దపీట

గజ్వేల్‌రూరల్: క్రీడారంగానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని గజ్వేల్ మండల సీఎం కప్–2023 టోర్నమెంట్ చైర్మన్, ఎంపీపీ అధ్యక్షురాలు దాసరి అమరావతి పేర్కొన్నారు. సిద్దిపేటలో జరిగిన జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో గజ్వేల్ క్రీడా జట్లు (పురుషుల, మహిళల) వాలీబాల్ పోటీల్లో ప్రథమ స్థానం, ఖోఖోలో పురుషుల జట్టు ద్వితీయ స్థానంలో నిలవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ప్రభుత్వం క్రీడారంగాభివృద్ధికి సైతం పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికితీసేందుకు క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

పోశమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠోత్సవం



పూజలు చేస్తున్న దేవి రవిందర్

కొండపాక(గజ్వేల్): కుకునూరుపల్లి మండలంలోని ఎల్లాయిగూడలో బుధవారం నిర్వహించిన పోశమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠోత్సవంలో రైతు బంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దేవి రవిందర్, ఎర్రవల్లి ఎంపీటీసీ దంపతులు విరుపాక ప్రణవీ శ్రీనివాస్‌రెడ్డిలు వేర్వేరుగా పోశమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టరు పాల శంకర్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధించి పర్యావరణాన్ని కాపాడాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న యువకులు

దుబ్బాకరూరల్: ప్లాస్టిక్ నిషేధించి పర్యావరణాన్ని కాపాడాలని హబ్సిపూర్ నెహ్రూయువకేంద్రం, జాంబవయూత్ నాయకులు పేర్కొన్నారు. మిషన్ లైఫ్ స్టైల్ ఎన్విరాన్‌మెంట్‌లో భాగంగా పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం పంచాయతీ ఆవరణలో మొక్కలు నాటారు. యువజన సంఘాల బాధ్యులు లక్ష్మణ్, సాగర్, పర్యావరణ సంరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని, ప్లాస్టిక్ బదులుగా ప్రత్యామ్నాయ సంచులు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు దేశానికే ఆదర్శం



దుబ్బాక: కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న లింగాయపల్లి యాదగిరి



కొండపాక(గజ్వేల్): శిబిరంలో పరీక్షలు చేస్తున్న తీరును పరిశీలిస్తున్న ర్యాగల్ల దుర్గయ్య

జెడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి

దుబ్బాక: సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని జెడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి అన్నారు. బుధవారం రాయపోల్ మండలం చిన్నమాసన్‌పల్లిలో కంటి వెలుగును ఏఎంసీ చైర్‌పర్సన్ ఇప్ప లక్ష్మీతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మున్నయ్య, సర్పంచ్ బుచ్చమ్మ, మున్న, ఇప్ప దయాకర్ తదితరులున్నారు.

కొండపాక(గజ్వేల్): మండల పరిధిలోని దర్గా గ్రామంలో బుధవారం కంటి వెలుగు వైద్య శిబిరాన్ని రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ ర్యాగల్ల దుర్గయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిడిశెట్టి శ్రీనివాస్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నూనె కుమార్, నాయకులు పాల్గొన్నారు.

చేర్యాల(సిద్దిపేట): సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ ఏనుగుల దుర్గయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ఎంపీటీసీ, కో–ఆప్షన్ సభ్యులు, వైద్యులు రమ్య, అనిల్ కుమార్, పంచాయతీ కార్యదర్శి రాజు పాల్గొన్నారు.

మిరుదొడ్డి(దుబ్బాక): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండో విడత కంటి వెలుగును ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ గజ్జెల సాయిలు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాలేరు శ్రీనివాస్, ఉప సర్పంచ్ నర్మెట మానస రంజీత్, పంచాయతీ సెక్రెటరీ మమత, రాజేశ్వర్, చంద్రం, వెంకట్‌రెడ్డి, రవి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ బలోపేతానికి కృషి చేయాలి



ధర్మారంలో నియామక పత్రాలను అందిస్తున్న కుమార్

మిరుదొడ్డి(దుబ్బాక): దుబ్బాకలో బీఆర్‌ఎస్ బలోపేతానికి యూత్ విభాగం సైనికుల్లా పని చేయాలని మిరుదొడ్డి మండల యూత్ అధ్యక్షుడు ధర్మారం కుమార్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని అల్వాల, ధర్మారం గ్రామాల్లో బుధవారం యూత్ సన్నాహక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు యూత్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు. అనంతరం యూత్ కమిటీలను ఎన్నుకున్నారు. అల్వాల, ధర్మారం బీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడిగా గణేష్, నిఖిల్, సోషల్ మీడియా అధ్యక్షుడిగా అంజిలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్ ఎండీ. అహ్మద్, అల్వాల సర్పంచ్ కిష్టయ్య, దుర్గారెడ్డి, గూళ్ల బాగులు, ప్రసాద్, ఏవీ రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్లకు గంటల తరబడి ఎదురుచూపులు



పడిగాపులు కాస్తున్న బాధితులు

మద్దూరు(హుస్నాబాద్): మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు ఆడిందే ఆటా పాడిందే పాటాగా వ్యవహరిస్తున్నారు. మీసేవాలో రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుక్ చేసుకొని తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లే రిజిస్ట్రేషన్‌లు కాక గంటల తరబడి ఎదురు చూస్తున్నామని బాధితులు వాపోతున్నారు. బుధవారం ఉదయం రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన పలువురు డిజిటల్ కీ లేకపోవడంతో మధ్యాహ్నం వరకు వేచి చూశారు. కార్యాలయంలో విధులు నిర్వహించే జూనియర్ అసిస్టెంట్ సెలవులో వెళ్తూ తనతో పాటు కీ తీసుకవెళ్లాడు. దీంతో రిజిస్ట్రేషన్ నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న అధికారులు సెలువుపై వెళ్లిన జూనియర్ అసిస్టెంట్ వద్దకు వెళ్లి డిజిటల్ కీ తీసుకొచ్చి రిజిస్ట్రేషన్లు ప్రారంభించారు. అధికారుల తీరుపై పలువురు మండిపడ్డరు.

‘రుతుప్రేమ’పై మహిళలకు అవగాహన అవసరం



అవగాహన కల్పిస్తున్న డీపీఓ దేవకీ దేవి

కొమురవెల్లి(సిద్దిపేట): రుతుప్రేమపై ప్రతీ మహిళకు అవగాహన అవసరమని డీపీవో దేవకీ దేవి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతువేదికలో మండలంలోని మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీపీవో దేవకీ దేవి మాట్లాడుతూ మానవ మనుగడను శాసించే పవిత్రమైన ప్రక్రియ రుతుచక్రమని అన్నారు. రుతుస్రావం సమయంలో మహిళలు వినియోగించే శానిటరీ ప్యాడ్స్ డంపింగ్ యార్డులలో గుట్టలుగా పేరుకుపోతున్నాయన్నారు. అంతే కాకుండా శానిటరీ ప్యాడ్స్ మరుగుదొడ్లలో, డ్రైనేజీలో వేయడం వల్ల డ్రైనేజీ వ్యవస్థ ఇబ్బందికరంగా మారుతుందన్నారు. శానిటరీ ప్యాడ్స్‌కు బదులుగా మెన్స్ట్రువల్ కప్పులను వినియోగించాలని కోరారు. సింగల్ యూజ్‌ప్లాస్టిక్‌ను వాడొద్దని మహిళలకు సూచించారు. ప్రతీ గ్రామంలో స్టీల్‌బ్యాంకును ఏర్పాటు చేసి ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సార్ల లత, ఆలయ చైర్మన్ గీస భిక్షపతి, డాక్టర్ శాంతి, డాక్టర్ మీనాక్షీ, అమీనా, ఎంపీడీఓ అనురాధ, ఎంపీవో మంజుల, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ బతుకమ్మ చెరువు మెట్లకు భూమిపూజ

జగదేవ్‌పూర్(గజ్వేల్): ఇటిక్యాల గ్రామంలో బతుకమ్మ చెరువులో బుధవారం మెట్ల నిర్మాణానికి సర్పంచ్ చంద్రశేఖర్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రమేశ్, రాములు, మల్లేశం, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

◆ రామాలయంలో పునర్వాసు వేడుకలు

మర్కూక్(గజ్వేల్): శ్రీ సీతారామ చంద్రమూర్తి పునర్వాసు నక్షత్రం పురస్కరించుకుని శ్రీ సీతారాముల కల్యాణం కనుల పండువగా జరిగింది. ఆలయ వ్యవస్థాపకులు హనుమంతరావు ఆధ్వర్యంలో పునర్వాసు కల్యాణం నేత్రపర్వంగా జరిగింది. హైదరాబాద్ పట్టణానికి చెందిన న్యాయవాది రాజేశ్వరి రాజేశ్వర్‌రావు దంపతులు కల్యాణదాతగా వ్యవహరించారు.

◆ సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి

మర్కూక్(గజ్వేల్): సైబర్ నేరాలపై ప్రతీ ఒకరు అవగాహన కలిగి ఉండాలని గజ్వేల్ రూరల్ సీఐ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి వెంకటాపూర్‌లో పోలీస్ కళాబృందం, కళాకారులు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ హరీష్, సిబ్బంది పాల్గొన్నారు.

◆ పెద్ద చెరువుకు నిధులు మంజూరు

చిన్నకోడూరు(సిద్దిపేట): చిన్నకోడూరులోని పెద్ద చెరువు మరమ్మత్తులకు నిధులు మంజూరైనట్లు సర్పంచ్ కాముని ఉమేశ్ చంద్ర తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ పెద్ద చెరువుకు మరమ్మత్తులు చేపడితే రైతాంగానికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

◆ మురుగు తొలగించరూ

చిన్నకోడూరు(సిద్దిపేట): గోనెపల్లి గ్రామంలో మురికి కాలువల్లో చెత్త, చెదారం నిండిపోయి, మురుగు నిలిచింది. దీంతో దుర్వాస వెదజల్లుతోంది. ఈ విషయంలో ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు.

◆ నేడు బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనం

దుబ్బాక: రానున్న ఎన్నికల్లో దుబ్బాక గడ్డపై బీఆర్‌ఎస్ జెండా రెపరెపలాడడం ఖాయమని దౌల్తాబాద్ మండల అధ్యక్షుడు రణం శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఇందూప్రియల్ గ్రామంలో గురువారం ఉదయం 10 గంటల నుంచి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

◆ ఫైలేరియా కిట్ల పంపిణీ

తొగుట(దుబ్బాక): స్థానిక పీహెచ్‌సీలో ఎంపీపీ లతానరేందర్‌రెడ్డి ఫైలేరియా కిట్లను బుధవారం ఫైలేరియా బాధితులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగంచేసుకోవాలని కోరారు. అనంతరం వైద్యాధికారి రాధాకిషన్ మాట్లాడుతూ మండలంలో 400మంది ఫైలేరియా బాధితులు ఉన్నారని తెలిపారు.

◆ ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేత

తొగుట(దుబ్బాక): కాన్గల్‌లో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీగంగమ్మ దేవాలయం ప్రారంభోత్సవానికి హాజరుకావాలని కోరుతూ దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావుకు ఆహ్వాన పత్రిక అందజేశారు. దుబ్బాకలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం గంగపుత్ర సంఘం అధ్యక్షుడు కాముని లక్ష్మీనారాయణ ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవాలయ ఉత్సవాలకు తనవంతుగా రూ. లక్ష చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మాజీ జిల్లా అధ్యక్షుడు విభీషన్‌రెడ్డి, చందుగౌడ్ పాల్గొన్నారు.

◆ నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ నాయకులు అన్నారు. బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో అనేక కార్పొరేట్ పాఠశాలలు అనుమతులు లేకుండా కొనసాగుతున్నాయన్నారు. అంతేకాక విద్యార్థుల తల్లిదండ్రులనుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యనాథ్, ప్రణయ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

◆ ఘనంగా ఎల్లమ్మ పండగ

చేర్యాల(సిద్దిపేట): గుర్జకుంట గ్రామంలో గౌడ కులస్తులు నిర్వహించిన శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని కల్యాణానికి మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి హాజరయ్యారు. ఆయన వెంట నర్సింగరావు, ఆంజనేయులు, కిష్టయ్య, ఆదినారాయణ, ఉపేందర్, జీవన్‌రెడ్డి, మల్లేషం, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, పర్శరాములు ఉన్నారు.

◆ ముగిసిన విగ్రహ ప్రతిష్ఠ

మద్దూరు(హుస్నాబాద్): గాగ్గిళ్లాపూర్ గ్రామంలో అలివేలుమంగ సమేత శ్రీ వేంటకశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠ ముగిసింది. బుధవారం ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు భారీ సంఖ్యలో హాజరై పూజలో పాల్గొన్నారు. ఈ విగ్రహ ప్రతిష్ఠలో మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, వైస్ ఎంపీపీ మల్లిపెద్ది సుమలత మల్లేశం, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మేక సంతోష్‌కుమార్, మంద యాదగిరిలు తదితరులు పాల్గొన్నారు.

◆ టాస్క్ ద్వారా ప్రయోజనాలు

సిద్దిపేటజోన్: తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్స్ అండ్ నాలెడ్జ్(టాస్క్) ద్వారా గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని టాస్క్ సీఈఓ శ్రీకాంత్ సిన్హా అన్నారు. బుధవారం ప్రతిభ డిగ్రీ, పీజీ కళాశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా టాస్క్ ద్వారా పొందుతున్న ఉద్యోగాలను గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సూర్య ప్రకాశ్ రావు తదితరులు పాల్గొన్నారు.

◆ మెప్మా ఉద్యోగిని తొలగించాలి

ప్రశాంత్ నగర్(సిద్దిపేట): మున్సిపల్ మెప్మా ఆర్పీల పట్ల అనుచితంగా వ్యాఖ్యలు చేసిన సాయికష్ణను విధుల నుంచి తొలగించాలని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అత్తు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాయి, ఫయాజ్, రాకేష్ పాల్గొన్నారు.

◆ జెడ్పీటీసీకి మాతృ వియోగం

దుబ్బాకరూరల్: జెడ్పీటీసీ కడతల రవీందర్‌రెడ్డి మాతృమూర్తి రాజమ్మ బుధవారం వారి స్వగ్రామం తిమ్మాపూర్‌లో అనారోగ్యంతో మృతి చెందింది. బాధిత కుటుంబాన్ని మంత్రి హరీశ్‌రావు, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే రఘునందన్‌రావు పరామర్శించారు.

◆ రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వం

గజ్వేల్‌రూరల్: రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా బీఆర్‌ఎస్ ప్రభుత్వం మోసం చేస్తుందని మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి ఆరోపించారు. బుధవారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉచితంగా ఎరువులను అందిస్తామని, రూ. లక్ష వరకు రైతు రుణమాఫీ చేస్తామని అసెంబ్లీలో ప్రకటించిన సీఎం ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.